# సంపాదకీయం

## మణిపూర్‌లో మరో విన్యాసం

రెండు తెగలకు చెందిన ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఈ హింసకు మీరే కారణమంటూ ఒకరినొకరు తిట్టిపోసుకుంటున్నారంటే, పరిస్థితి ఎంత దిగజారిందో అర్థమవుతుంది. ఒక మీతీ ముఖ్యమంత్రి, నాగా, కుకీలనుంచి ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఉంటే మణిపూర్ ప్రశాంతంగా ఉంటుందన్న భ్రమ వేగంగా తొలగిపోయింది. ఆరేళ్ళనాటి మీతీ--కుకీ హింస ఇప్పుడు నాగా కుకీలకు బదిలీ అయి మణిపూర్ మండుతోంది. మంగళవారం తెల్లవారుజామున మూడు నాగా గ్రామాలపై కుకీ మిలిటెంట్లు జరిపిన దాడి మంటలను మరింత ఎగదోస్తోంది. ఈ ఘటనలో నలుగురు మరణించడంతోపాటు, నాగా తెగకు చెందిన ముప్పై ఇళ్ళు, ఆస్తిపాస్తులు దగ్ధమైనాయి. దీనికి ఒకరోజు ముందు కుకీ గ్రామంపై నాగాలు దాడిచేసి నలుగురిని చంపినందుకు ప్రతీకారం ఇది.రెండు తెగల మధ్యా వరుస దాడులతో పాటు, ఉపముఖ్యమంత్రుల పరస్పర ఆరోపణలు ప్రభుత్వం పరువు మరింత దిగజార్చాయి. నాగాలమీద వరుస దాడులకు కుకీ ఉపముఖ్యమంత్రి సహకరిస్తున్నారని, ఆమె భర్త నేతృత్వంలోని కుకీ నేషనల్ ఫ్రంట్ (కెఎన్ఎఫ్--పి) మిలిటెంట్లు అత్యంత పాశవికంగా అమాయక నాగాలను ఊచకోతకోస్తున్నారని నాగా ఉపముఖ్యమంత్రి ఆరోపణ. భర్తతో కలసి నాగాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఆమె మీద చర్యలు తీసుకోవాలంటూ ఈయన కేంద్రహోంమంత్రికి ఒక లేఖరాశారు. నాగా ఎమ్మెల్యేలు, నాగా తెగ పెద్దలంతా దీనిపై సంతకాలు చేశారు. ఈ ఏడాది మేలో ఆరుగురు నాగాల అపహరణ, అనంతరం ఘోరమైన స్థితిలో వారి మృతదేహాలు లభ్యం కావడం నుంచి ఇప్పటివరకూ జరిగిన పరిణామాలన్నీ ఈ లేఖలో గుర్తుచేస్తూ, మారణాయుధాలతో దాడులకు పాల్పడటంతోపాటు, ఎక్కడికక్కడ నాగాలను ఈ సంస్థ గుట్టుచప్పుడు కాకుండా చంపి, వేర్వేరు చోట్ల పూడ్చిపెడుతున్నదని వారు ఆరోపించారు. ఆ దుర్మార్గుడి కారణంగానూ, భార్య ఉపముఖ్యమంత్రిగా అతడికి రహస్యసహకారం అందిస్తున్నందునా రాష్ట్రంలో శాంతిస్థాపన సాధ్యపడటం లేదని, అందువల్ల అన్ని కుకీ మిలిటెంట్ గ్రూపులతో ఉన్న ఒప్పందాలన్నీ రద్దుచేసి మిలిటెంట్ల ఏరివేతకు ఉపక్రమించాలన్నారు వారు. కేంద్రప్రభుత్వం తక్షణమే సాహసోపేత నిర్ణయం చేయకుంటే, మణిపూర్ చేజారిపోతుందన్నది ఆ లేఖ సారాంశం. ఇక, బుధవారం నుంచి ఆరంభం కాబోతున్న అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనవద్దంటూ కుకీ--జో ఎమ్మెల్యేలకు ఆ తెగ అత్యున్నత సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఆరేళ్ళుగా కుకీలకు అన్యాయం జరుగుతున్నా, ఊచకోతలు సాగుతున్నా, స్వయంపాలన సహా చాలా డిమాండ్లను కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు బేఖాతరుచేసినందున అసెంబ్లీలో కాలుపెట్టవద్దని తమ ఎమ్మెల్యేలను ఆ సంఘం హెచ్చరించింది. అరవైమంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో ప్రస్తుతం ఎనిమిదిమంది కుకీ ఎమ్మెల్యేలున్నారు. వీరిలో ఆరుగురు బీజేపీవారే.మణిపూర్ కొండప్రాంతాల్లో కుకీ--నాగా హింస సాగుతూండగా, లోయలో మీతీలు రాష్ట్రంలో ఎన్ఆర్సీ అమలు కోసం బంద్ పాటిస్తున్నారు. నాగా సంఘాలు కూడా ఈ డిమాండ్‌కు మద్దతునిస్తూ మీతీ సంస్థలతో కలిసి నడుస్తున్నాయి. జనగణనకు ముందే జాతీయ పౌరపట్టికను సిద్ధంచేయాలన్నది మీతీ--నాగా ఉమ్మడి డిమాండ్. కుకీ జో సంఘాలు జనగణనను స్వాగతిస్తూనే, తమ పుట్టుపూర్వోత్తరాలూ అక్రమవలసల కట్టుకథలతో తెగను అప్రదిష్టపాల్జేసే కుట్ర బలంగా సాగుతోందంటూ ఎన్ఆర్సీని మాత్రం వ్యతిరేకిస్తున్నాయి. మణిపూర్‌లో సెప్టెంబర్ ఒకటినుంచి ఆరంభం కావాల్సిన జనగణనను వాయిదావేస్తూ ముందురోజు సోమవారం కేంద్రం తీసుకున్న నిర్ణయంతో మీతీ--నాగాల డిమాండ్ నెరవేరినట్టయింది. అయితే, ఎన్ఆర్సీని ప్రకటించేవరకూ తమపోరాటం ఆగదని ఆ సంఘాలు హెచ్చరిస్తున్నాయి. మీతీల డిమాండ్‌కు తలొగ్గి జనగణనను వాయిదావేసిన కేంద్ర ప్రభుత్వం, కుకీ జోలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఎన్నార్సీకి కూడా సానుకూలంగానే ఉన్నట్టు కనబడుతోంది. బీరేన్‌సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నార్సీకి అనుకూలంగా చేసిన తీర్మానాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి గుర్తుచేస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నార్సీని అమలుచేయించే నిమిత్తం ముఖ్యమంత్రి యుమ్నమ్ ఖేమ్‌చంద్ ఇటీవలే తమ ఎమ్మెల్యేలను ఢిల్లీ పంపారు కూడా. చీలికలు పీలికలైన మణిపూర్ సమాజం మరమ్మతుకు నోచుకోవడానికి బదులు, రాబోయే రోజుల్లో మరిన్ని ఘోరాలు చూడాల్సి రావచ్చు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలతో చంద్రబాబు నేడు కీలక భేటీ

**మొదటిపేజీ తరువాయి -** పాటు కరవు భత్యం బకాయిలు తదితర కీలక అంశాలపై ఈ భేటీలో సమగ్రంగా చర్చించనున్నారు. సచివాలయంలో ఏపీ జేఏసీ నాయకులు ఎ. విద్యాసాగర్, డీవీ రమణ, భారతీ ప్రసాద్ తదితరులు సీఎం చంద్రబాబును కలిశారు. ఉద్యోగ వర్గాల్లో నెలకొన్న ఆందోళనలను, ఆర్థికేతర సదుపాయాల పెండింగ్ అంశాలను విద్యాసాగర్ సీఎంకు వివరించి, తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి... ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అత్యంత కట్టుబడి ఉందో స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగులకు అందాల్సిన న్యాయమైన ప్రయోజనాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా చర్చలు జరుపుతున్న తరుణంలో, ఉద్యోగ సంఘాలు తొందరపడి ఆందోళన బాట పట్టడంపై సీఎం చంద్రబాబు కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సమగ్ర చర్చల వేదిక అందుబాటులో ఉన్నప్పుడు కొద్దిగా ఓర్పు వహించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రితో భేటీపై హర్షం వ్యక్తం చేసిన ఏపీ జేఏసీ నేతలు... ప్రభుత్వం వైపు నుంచి సానుకూల చర్చల ప్రక్రియను స్వాగతిస్తున్నామని, సీఎం స్థాయిలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## ఎవరెస్ట్ మంచుకు కొత్త ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి - ద**

పరిశోధకులు గుర్తించారు.ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ప్రతి క్లైంబింగ్ సీజన్‌లో వేలాది మంది పర్వతారోహకులు, పర్యాటకులు, గైడ్లు, సిబ్బందితో సందడిగా మారుతుంది. వంట, విద్యుత్, వేడి కోసం ఎల్పీజీ, కిరోసిన్, పెట్రోల్ వాడుతున్నారు. వీటి నుంచి భారీగా వేడి విడుదలవుతోంది. మనుషుల మూత్ర విసర్జనను కూడా పరిశోధకులు లెక్కల్లోకి తీసుకున్నారు.2023 వసంతకాలంలో బేస్ క్యాంప్‌లో విడుదలైన మొత్తం వేడి 8,49,174 మెగాజౌళ్లుగా అంచనా వేశారు. ఈ వేడి దాదాపు 2,492 టన్నుల మంచును కరిగించగలదని అధ్యయనం వెల్లడించింది.1991 నుంచి 2023 వరకు ల్యాండ్సాట్ ఉపగ్రహ సమాచారాన్ని పరిశీలించగా బేస్ క్యాంప్ ప్రాంతంలో ఉష్ణోగ్రత ఏటా 0.28 డిగ్రీల సెల్సియస్ పెరిగినట్లు తేలింది. ఖుంబు హిమానీనదంతో పోలిస్తే ఇక్కడ వేడెక్కుతున్న వేగం దాదాపు రెండింతలుగా ఉంది.ప్రస్తుతం ఎవరెస్ట్ బేస్ క్యాంప్ హిమానీనదంపైనే ఉంది. పరిస్థితులు మరింత దిగజారితే క్యాంప్‌ను తరలించాల్సి రావచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ప్రస్తుత క్యాంప్‌కు నైరుతి దిశలో స్థిరమైన నేలపై రెండు ప్రత్యామ్నాయ ప్రాంతాలను కూడా గుర్తించారు.

## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం

**మొదటిపేజీ తరువాయి -**

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు.అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు.ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

## 2027 ఫిబ్రవరి వరకు ఎల్ నినో ఉద్ధృతి

**మొదటిపేజీ తరువాయి -** ప్రపంచ వ్యాప్తంగా చూస్తున్న వాతావరణ మార్పులు రానున్న రోజుల్లో మరింత దారుణంగా మారబోతున్నాయా మన దేశంలో వర్షాలు తగ్గి, ఎండ తీవ్రత ఊహించని స్థాయిలో పెరగబోతోందా అవుననే అంటోంది ప్రపంచ వాతావరణ సంస్థ. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన 'ఎల్ నినో' పరిస్థితులు మరింత తీవ్రరూపం దాల్చి, ఫిబ్రవరి 2027 వరకు కొనసాగే అవకాశం ఉందని డబ్ల్యూఎంఓ హెచ్చరించింది. దీనివల్ల వర్షపాతం, ఉష్ణోగ్రత సరళిపై గణనీయమైన ప్రభావం పడవచ్చునని పేర్కొంది. అలాగే వరదలు, కరవు, తీవ్రమైన వేడి వంటి ప్రమాదాలు కూడా తలెత్తవచ్చని ఆ సంస్థ వెల్లడించింది. ఈ దీర్ఘకాలిక ఎల్ నినో ప్రభావం భారత్ వాతావరణంపై, ముఖ్యంగా వర్షపాతం, వ్యవసాయ రంగాన్ని ఎలా దెబ్బతీయబోతోందో ఇప్పుడు ఈ కథనంలో చూద్దాం తెలుసుకుందాం.గురువారం డబ్ల్యూఎంఓ సెక్రటరీ జనరల్ సెలెస్టె సౌలో ఎల్‌నినో పై కీలక విషయాలు వెల్లడించారు. "స్పానిష్ భాషలో 'ఎల్ నినో' అంటే చిన్నపిల్లవాడు అని అర్థం. కానీ ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు, మానవ సమాజాలకు మిగిల్చేది మాత్రం కోలుకోలేని దెబ్బ. పసిఫిక్ మహాసముద్రంలోని ఉష్ణోగ్రతల్లో వచ్చే మార్పుల వల్ల ఏర్పడే ఈ ఎల్ నినో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కరువులు, వరదలు, రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలకు కారణమవుతోంది. ఎల్ నినో తీవ్రత పెరిగే కొద్దీ ఈ ప్రభావాలు మరింత పెరుగుతాయని మేము అంచనా వేస్తున్నాం" అని ఆమె హెచ్చరించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) సెప్టెంబర్ నెల అంచనాలో, ఎల్ నినో పరిస్థితులు వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగవచ్చని పేర్కొన్న కొద్ది రోజులకే డబ్ల్యూఎంవో ఈ అంచనాలను వెలువరించడం గమనార్హం.సాధారణంగా ఎల్ నినో ఏర్పడిన సంవత్సరాల్లో భారతదేశంలో రుతుపవనాలు బలహీనపడటం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఆగస్టు నెల గణాంకాలను పరిశీలిస్తే, దేశవ్యాప్తంగా సాధారణం కంటే 16 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. అంతేకాకుండా 1901 నుంచి ఇప్పటివరకు నమోదు కానంత అత్యధిక ఉష్ణోగ్రతలు ఈ ఆగస్టులోనే నమోదయ్యాయి.ఇక సెప్టెంబర్ నెలలో కూడా సుదీర్ఘకాల సగటు వర్షపాతంలో 91 శాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని ఐఎండి అంచనా వేసింది. ఇది రైతాంగానికి, ముఖ్యంగా వర్షాధార పంటలకు తీవ్ర ఆందోళన కలిగించే అంశం.కేవలం వర్షాకాలం మాత్రమే కాదు చలికాలంపై కూడా ఎల్ నినో నీడలు అలుముకున్నాయి. ఇప్పటికే దేశంలో శీతాకాలపు రోజులు తగ్గిపోతున్నాయని దిల్లీకి చెందిన 'క్లైమేట్ ట్రెండ్స్' సంస్థ తన అధ్యయనంలో వెల్లడించింది. ఉత్తర భారతదేశంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. ఫిబ్రవరి నెలలో ప్రతి దశాబ్దానికి ఉష్ణోగ్రత 0.69 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతోందని అంచనా. మార్చి, ఏప్రిల్ నెలల్లో కూడా వరుసగా 0.58 డిగ్రీలు, 0.66 డిగ్రీల సెల్సియస్ మేర వేడి పెరుగుతోంది.ఈ ఉష్ణోగ్రతల పెరుగుదల మన ఆహార భద్రతపై నేరుగా ప్రభావం చూపుతోంది. శీతాకాలంలో పండించే ముఖ్యమైన రబీ పంట అయిన గోధుమలపై ఇది ప్రభావం చూపి పంట దిగుబడి భారీగా తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట కాలం ముగిసే సమయంలో వచ్చే ఈ వేడిగాలులు రైతులకు కోలుకోలేని దెబ్బగా మారుతున్నాయి. ఎల్ నినో సుదీర్ఘకాలం కొనసాగే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నందున, ఇటు ప్రభుత్వం అటు రైతాంగం ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీటి నిల్వల నిర్వహణ, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఉష్ణోగ్రత తట్టుకునే విత్తనాల వినియోగంపై దృష్టి సారించాల్సి ఉంది.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి -** కూటమి నేతలంతా సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకుని, ఐక్యంగా పనిచేయడం ద్వారా స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం

**మొదటిపేజీ తరువాయి -** తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు.వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి.ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది.ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు

**మొదటిపేజీ తరువాయి -** చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిసున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకు న్నారు.భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజ నకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు. భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.

## దమ్ముంటే హరీశ్ రావు భార్య నాపై పోటీ చేయాలి



**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణలో రాజకీయ ప్రత్యర్థుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర స్థాయికి చేరాయి. నూతనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించిన కల్వకుంట్ల కవిత... బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ధైర్యముంటే హరీశ్‌రావు తన భార్యను తనపై పోటీకి దింపాలని బహిరంగ సవాల్ విసిరారు.తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించిన కవిత... హరీశ్‌రావు నేరుగా బరిలోకి రాకుండా తెరవెనుక రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమని భావిస్తే రాజకీయాలను పక్కనపెట్టి ఆయన తన భార్యను బరిలోకి దించవచ్చని, ఆమె తనపై పోటీ చేసినా స్వాగతిస్తానని స్పష్టం చేశారు. గతంలో సిద్దిపేట నుంచి హరీశ్‌రావుపై పోటీ చేస్తానని చెప్పిన మాటను గుర్తు చేసిన కవిత... వచ్చే ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు సంకేతాలిచ్చారు.ఇదే సమయంలో ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను కవిత బహిరంగంగా వెల్లడించారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని, ఆ పదవికి హుందాతనం, గౌరవం చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు బీజేపీతో రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

## నిర్మాణాల నాణ్యతలో రాజీపడొద్దని ఆదేశం

**మొదటిపేజీ తరువాయి -** చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఆ పోస్టులతో మాకు సంబంధం లేదు

**మొదటిపేజీ తరువాయి -** సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు.మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు.గత నెలలో



వరంగల్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఓటు వేయాలని సీఎం పిలుపునివ్వడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకాశ్ రెడ్డి బరిలో ఉన్నా, తాను పరకాల నుంచి పోటీ చేస్తానని సుస్మిత ప్రకటించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ సంఘం సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయలేరని సురేఖ ఇచ్చిన సమాధానంపై పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. క్రమశిక్షణ సంఘం ఆమెపై కఠిన చర్యలకు సిఫార్సు చేసింది.కాగా, కేబినెట్ నుంచి తనను తొలగించడాన్ని కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని ఆమె ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఈ కుట్ర వెనుక ఉన్నారని విమర్శించారు. అయితే, తాను, తన భర్త కొండా మురళి కాంగ్రెస్ పార్టీని వీడబోమని ఆమె స్పష్టం చేశారు. బీజేపీలో చేరడం లేదా కొత్త పార్టీ పెట్టడం వంటి ప్రచారాన్ని తోసిపుచ్చుతూ "నేను ఎక్కడికీ వెళ్లడం లేదు" అని స్పష్టం చేశారు.

# కాణిపాక వినాయకుడికి సికింద్రాబాద్ చేనేత కార్మికుడి పట్టు వస్త్రాలు

--మగ్గం పనులను ప్రారంభించిన ఆలయ చైర్మన్ సురేంద్రబాబు

**సికింద్రాబాద్,సెప్టెంబర్ 04 ( ప్రజామంటలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చిత్తూరు జిల్లాలోని కాణిపాకంలో వెలసిన శ్రీ స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 14 నుండి 21 రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి సికింద్రాబాద్ కు చెందిన మార్కండేయ వంశస్థుల వారసుడు, అఖిల భారత చేనేత కళా వైభవం చైర్మన్ ఎస్.ఎస్. జయరాజు ఆధ్వర్యంలో చేనేత పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. ఇందుకోసం కాణిపాకం ఆలయ వసతి ప్రాంగణంలో ప్రత్యేకంగా చేనేత మగ్గాన్ని ఏర్పాటు చేసి, అత్యంత భక్తిశ్రద్ధలు, నియమనిష్టలతో స్వామివారి పట్టు వస్త్రాల తయారీ పనులను ప్రారంభించారు.ఈ నేత తయారీ కార్యక్రమాన్ని కాణిపాకం దేవస్థానం చైర్మన్ సురేంద్రబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..ఆలయ చరిత్రలోనే



మొట్టమొదటిసారిగా ప్రాంగణంలోనే మగ్గం ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వినాయకుడి కోసం వస్త్రాలు నేయడం గొప్ప విషయమని కొనియాడారు. నిర్వాహకులు చూపుతున్న భక్తిప్రపత్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం అఖిల భారత చేనేత కళా వైభవం చైర్మన్ ఎస్.ఎస్. జయరాజు మాట్లాడుతూ..భారతీయ సంస్కృతిలో చేనేత కళ అతి ప్రాచీనమైనదని, పురాణ కాలంలో దేవతలకు వస్త్రాలు నేసి సమర్పించిన మార్కండేయ వంశస్తుల విశిష్ట చరిత్రను నేటి తరానికి చాటిచెప్పడమే తమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇప్పటికే భద్రాచలం శ్రీరామనవమి కల్యాణోత్సవం, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి జాతర, గోల్కొండ బోనాలు, బల్కంపేట ఎల్లమ్మ వార్షిక కల్యాణోత్సవం, కొండగట్టు హనుమాన్ జయంతి, వరంగల్ భద్రకాళి దేవి శరన్నవరాత్రులు, జోగులాంబ శక్తిపీఠం బ్రహ్మోత్సవాలు, స్వర్ణగిరి వేంకటేశ్వరస్వామి ప్రారంభోత్సవం వంటి ఎన్నో ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో దేవతామూర్తులకు పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కళాకారులు చంద్రశేఖర్, రామకృష్ణ, శంకర్, వేణు, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలన అంతా మోసమే- పెద్దపల్లి జిల్లా ధర్మారంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో 'వంటా-వార్పు' నిరసన





గొల్లపల్లి సెప్టెంబర్ 04 ప్రజా మంటలు : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ధర్మపురి నియోజకవర్గం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం "వంటా-వార్పు" నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల ఈశ్వర్ నేతృత్వంలో ఈ నిరసన ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాల విస్మరణ: తులం బంగారం, మహిళలకు నెలకు రూ. 2,500 భృతి, విద్యార్థినులకు ఉచిత స్కూటీల పంపిణీ వంటి కీలక హామీలను పక్కనబెట్టి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు.కేసీఆర్ సంక్షేమ పథకాల నిలిపివేత: కేసీఆర్ హయాంలో ఎంతో ఆదరణ పొందిన బీసీ బంధు, ఎస్సీ బంధు, కేసీఆర్ కిట్, పెన్షన్ల పెంపు వంటి ప్రజాకర్షక పథకాలను నిలిపివేసి ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోందని విమర్శించారు.పాలనా వైఫల్యం: 1000 రోజుల పాలనలో అభివృద్ధి శూన్యమని, కేవలం ప్రకటనలకే పరిమితమైన కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు సన్నద్ధం కావాలని కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ తన హామీలను నెరవేర్చే వరకు గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు..



# కాంగ్రెస్ గద్దెనెక్కి 1000 రోజులైనా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దగా మోసం చేసింది

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి సెప్టెంబర్ 04 ప్రజా మంటలు :** గొల్లపల్లి మండల కేంద్రములో భారీ ఎత్తున రైతులు, కార్యకర్తలతో ఎడ్ల బండి పై ర్యాలీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ 1000 రోజుల అభివృద్ధి ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను తనకు పంపడం కాకుండా, అల్లూరి లక్ష్మణ్ కుమార్ ముందుగా తన స్వంత పరిపాలనను ప్రజలు ఏమనుకుంటున్నారో చెక్ చేసుకోవాలని విమర్శించారు.కకేసీఆర్ చేసిన అప్పుల గురించి పార్లమెంట్‌లో నాటి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇచ్చిన గణాంకాలను గుర్తుచేశారు. మొత్తం అప్పు రూ. 3,90,000 కోట్లు కాగా, అందులో రూ. 72,000 కోట్లు ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన అప్పులని వివరించారు.ఉమ్మడి రాష్ట్ర అప్పులు మినహాయిస్తే ఖజ= చేసింది 2,00,000 కోట్ల పైచిలుకు మాత్రమేనని వివరించారు.ప్రస్తుత ప్రభుత్వ అప్పులు: ప్రస్తుత ప్రభుత్వం మూడేళ్లు పూర్తి కాకుండానే 3,50,000 కోట్ల అప్పులు చేసిందని, కానీ ఎక్కడా ఏ అభివృద్ధి లేదా నిర్మాణం కనిపించడం లేదని ప్రశ్నించారు.కేసీఆర్ హయాంలో చేసిన అప్పులు కాళేశ్వరం ప్రాజెక్టు, 40 లక్షల ఎకరాలకు నీరు, గురుకుల పాఠశాలలు, మెడికల్ కాలేజీలు, కలెక్టరేట్లు, పోలీస్ కమిషనరేట్లు, బస్తీ దవాఖానాలు వంటి ఆస్తుల సృష్టికే వినియోగించారని గుర్తుచేశారు.రైతు బంధు, రైతు బీమా, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఉచిత ప్రసవాలు మరియు కేసీఆర్ కిట్లు వంటి పథకాల అమలులో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.రోళ్లవాగు ప్రాజెక్టు 95% పూర్తయినా గేట్లు పెట్టకపోవడం, అక్కపల్లి చెరువు, యశ్వంతరావుపేట చెరువు, దొంతాపూర్ రోడ్డు, మాతా శిశు ఆసుపత్రిలో సిబ్బంది లేకపోవడం మరియు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.అక్కపెల్లి చెరువు అభివృద్ధికి 72 కోట్లు, దొంతాపూర్ రోడ్డుకు 32 కోట్లు, క్యాంప్ ఆఫీస్ రోడ్డుకు 16 కోట్లు కేటాయించామని చెప్పారు.మ్యాదరి గండి మాటు పనులకు 6 కోట్లతో టెండర్లయినా పనులు ప్రారంభించలేదన్నారు. యశ్వంతరావుపేట చెరువు పూడికతీత మరియు అభివృద్ధికి 5 కోట్లు తెచ్చినా పనులు మొదలుకాలేదన్నారు.కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులపై విమర్శలకు సమాధానంగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ అప్పు 3,90,000 కోట్లు అని, అందులో ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన 72,000 కోట్ల అప్పు కూడా కలిసి ఉందన్నారు.కేసీఆర్ చేసిన అప్పులు సొంతానికి కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు (40 లక్షల ఎకరాలకు నీరు), గురుకుల పాఠశాలలు, జిల్లాల వారీగా మెడికల్ కాలేజీలు, కలెక్టరేట్లు, పోలీస్ కమిషనరేట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి వెచ్చించారని గుర్తుచేశారు.ప్రస్తుత ప్రభుత్వం చేసిన 3.5 లక్షల కోట్ల అప్పులతో ఎలాంటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు చేపట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, పెన్షన్ల పెంపు, 2,500 మహిళా సహాయం వంటి హామీలు నెరవేర్చలేదని విమర్శించారు.లింక్ కెనాల్ (ఐ83దీ/11): మేడారం రిజర్వాయర్ నుండి 14 గ్రామాలకు సాగునీరు అందించే లింక్ కెనాల్ పనులను రూ. 12 కోట్లతో పూర్తి చేశామని తెలిపారు.రోళ్ళవాగు ప్రాజెక్టు ధర్మపురి, సారంగాపూర్ మండలాలకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టు పనులు 95% పూర్తయినా, కేవలం గేట్లు పెట్టడంలో అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు.రాయపట్నం, ముత్తురూరు, రాజారం-ధమ్మన్నపేట లిఫ్ట్ ఇరిగేషన్ పనుల నిర్వహణ సరిగా లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.కేసీఆర్ పాలనలో దివ్యాంగుల బడ్జెట్‌ను 5 కోట్ల నుండి 65 కోట్లకు పెంచి ల్యాప్‌టాప్‌లు, త్రీ-వీలర్ వాహనాలు, బ్యాటరీ సైకిళ్లు అందించామని, ప్రస్తుతం ఆ సంక్షేమం నిలిచిపోయిందని అన్నారు.'రైతు బంధు' ద్వారా ఏడాదికి 10,000 ఆర్థిక సాయాన్ని 80 లక్షల మంది రైతులకు ఒకే రోజు ఉదయం నుండి సాయంత్రం లోపు అందించిన ఘనత అన్నారు 'రైతు బీమా' కోసం ప్రభుత్వం ఏడాదికి 1,500 కోట్లు ప్రీమియం చెల్లించి రైతు కుటుంబాలకు రక్షణగా నిలిచిందన్నారు.రైతు భరోసా, దళితబంధు, పెన్షన్ల పెంపు 2,000 నుండి 4,000 మహిళలకు 2,500 సాయం,



కళ్యాణలక్ష్మిలో తులం బంగారం వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.గతంలో దివ్యాంగుల సంక్షేమ బడ్జెట్ ను 5 కోట్ల నుండి 65 కోట్లకు పెంచి స్కూటర్లు, లాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్లు, బ్యాటరీ సైకిళ్లు అందించామని, ఇప్పుడు ఒక్క బ్యాటరీ సైకిల్ కూడా ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు.మొత్తంగా, ఖజ= హయాంలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎత్తిచూపుతూ విమర్శలు గుప్పించారు ఈ కార్యక్రమంలో ఎల్లల శ్రీకాంత్ రెడ్డి, రాజసుమన్ రావు గోస్కుల జలంధర్,ఆవారి చందు, ఆవుల సత్తయ్య,కాంపెల్లి హనుమాన్లు, కనుకట్ల లింగారెడ్డి, అయ్యో రాజేష్,అలిశెట్టి రవీందర్, బలబక్తుల కిషన్, నక్క శంకరయ్య,కచ్చు కొమురయ్య,మారం శేఖర్, సామల విరస్వామి,జనప వెంకటేష్, గద్దం గంగాధర్, తాండ్ర కిరణ్,ధర్మపురి నియోజకవర్గ మండల కార్యకర్తలు నాయకులు తదితరులు పాలొగొన్నారు.









శాతవాహన యు.పి ఎస్. వాణీ నగర్, జగిత్యాలలో కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం.

# ఇంటర్ విద్యను తీసేయడం కొరివితో తలగొక్కున్నట్టే

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత




**(ప్రజా మంటలు):: హైదరాబాద్, సెప్టెంబర్ 4:** ఇంటర్మీడియేట్ విద్యను రద్దు చేయాలనుకోవడం కొరివితో తలగొక్కున్నట్టేనని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. నాంపల్లిలో జరిగిన 'సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్' సమావేశంలో ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ఇంటర్ విద్య దేశంలోనే అత్యుత్తమంగా ఉందని, దానిని మరింత బలోపేతం చేయాలి తప్ప తొలగించకూ డదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగంపై చేస్తున్న ప్రకటనలు గందరగోళంగా ఉన్నాయని విమర్శించారు. కీలక నిర్ణయాల ముందు విద్యా నిపుణులతో సంప్రదించాలని సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యలను బలహీనపరిచే ఆలోచనలు మానుకోవాలని కోరారు.రాజకీయ సంకల్పం ఉంటే రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం అందించడం సాధ్యమేనని కవిత పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయంలో తగిన మొత్తాన్ని విద్య, వైద్య రంగాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై పెంబట్లలో బీఆర్ఎస్ వంటా వార్పు

రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది: జీవన్‌రెడ్డి



**జగిత్యాల సెప్టెంబర్ 04 (ప్రజా మంటలు)::** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలు అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం పెంబట్లలో వంటా వార్పు, నిరసన ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు రూ.2,500, పెన్షన్ల పెంపు, కళ్యాణలక్ష్మికి తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. 24 గంటల ఉచిత విద్యుత్, రైతు సంక్షేమం కావాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అన్నారు.రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించిన జీవన్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు సూచనల మేరకే పాలన సాగుతోందని విమర్శించారు. కాంగ్రెస్‌ను అంతం చేసేందుకే రేవంత్‌రెడ్డి ఆ పార్టీలో చేరినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.దావా వసంత సురేష్ మాట్లాడుతూ.. మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కళ్యాణలక్ష్మి పథకాన్ని సైతం నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. హామీలు అమలు చేయని ప్రభుత్వానికి మహిళలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# ఎండపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





**వెల్గటూర్, సెప్టెంబర్ 04 (ప్రజా మంటలు):** ఎండపల్లి మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. ఆరు గ్యారెంటీలతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గోళ్ల తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ గూడ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు గెల్లు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంగ రమేష్, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎల్. రమణ జన్మదిన వేడుకలు ఘనంగా





**జగిత్యాల, సెప్టెంబర్ 04 (ప్రజా మంటలు):** బీఆర్ఎస్ శాసనమండలి ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ 65వ జన్మదిన వేడుకలను జగిత్యాలలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఆయన పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, బీఆర్ఎస్ యువజన నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.అలాగే శ్రీ వాల్మీకి ఆవాసంలోని చిన్నారులకు అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం- ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**సారంగాపూర్, సెప్టెంబర్ 4 (ప్రజా మంటలు):** బీర్పూర్ గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, మైక్ సెట్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేరాల నియంత్రణతో పాటు గ్రామాల్లో కమ్యూనిటీ భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ముఖ్యమైన కూడళ్లు, పంచాయతీ కార్యాలయాల వద్ద కెమెరాల ఏర్పాటుతో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చని తెలిపారు. గ్రామస్థులు కూడా తమ ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సర్పంచ్ హరీష్, ఉపసర్పంచ్ జితేందర్, పీఏసీఎస్ చైర్మన్ నవీన్‌రావు, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి- ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల, సెప్టెంబర్ 4 (ప్రజా మంటలు):** జగిత్యాల పట్టణంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. ఉప్పరిపేటలోని వెలమ సంక్షేమ సంఘంలో రూ.3 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, బోర్ మోటార్ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కౌన్సిలర్లు సరిత, రమేష్‌రావు, దుమాల రాజ్‌కుమార్, గిరిధర్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్‌రావు, సంఘం అధ్యక్షుడు భగవంత్‌రావు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

**జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్**

**ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్**

**ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో**

**శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం**



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన 17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జూూా-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది.రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువజామున 2గంటల 55నిమిషాలకు 17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం జూూా-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల బరువు ఉన్న 05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించను ంది.వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన ూూం-జ62 రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత 17 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది.తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎ.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫామ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు."ఈ ఏడాది మేం మరో 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ఎన్‌వీఎస్-03 నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగాన్ని కూడా చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దీనితోపాటు ఇదే క్యాలెండర్ సంవత్సరంలో గగన్‌యాన్ మానవరహిత వాహకనౌక ప్రయోగాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం."వి. నారాయణన్, ఇస్రో ఛైర్మన్

**ఇస్రో శాస్త్రవేత్తలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు**

జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# సురేఖ బర్తరఫ్‌తో కేబినెట్ లో పెరిగిన ఖాళీల సంఖ్య విస్తరణపై మళ్లీ ఆసక్తికర చర్చ

**మంత్రివర్గంలో మొత్తం 18 మంది మంత్రులకు అవకాశం**

**ప్రస్తుతం 3 మంత్రి పదవుల కోసం ఆశావహుల పోటీ**

**పదవుల ఎంపికలో కీలకాంశాలను పరిగణనలోకి తీసుకోనున్న అధిష్ఠానం**

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై మళ్లీ ఆసక్తికర ాచర్చ మొదలైంది. ఇప్పటికే ఖాళీగా ఉన్న 2 మంత్రి పదవులకు తోడు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో మరో బెర్త్ ఖాళీ అయ్యింది. దీంతో ప్రస్తుతం 3 మంత్రి పదవుల కోసం పెద్ద సంఖ్యలో ఆశావహులు పోటీ పడుతున్నారు. అయితే మంత్రి పదవుల ఎంపికలో సీనియారిటీతో పాటుగా సామాజిక సమీకరణాలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం, పార్టీకి చేసిన సేవలు, గెలుపు సామర్థ్యం, రాజకీయ అవసరాలు వంటివి పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.సీనియారిటీ, సామాజిక సమీకరణాలపై ప్రత్యేక దృష్టి తెలంగాణలో రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో 18 మంది మంత్రులకు అవకాశం ఉండగా, రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. ఆ రెండు బెర్తుల భర్తీ కోసం చాలా కాలంగా పోటీ కొనసాగుతోంది. ఆది శ్రీనివాస్, బాలు నాయక్, రాంచందర్ నాయక్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ తదితర పేర్లు పలు సందర్భాల్లో తెరపైకి వచ్చాయి. ఇప్పుడు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించడంతో మరో పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు 3 బెర్తులు భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ 3 స్థానాల భర్తీలో ప్రస్తుతం కేబినెట్‌లో ఏ సామాజికవర్గానికి ఎంత ప్రాతినిధ్యం ఉంది ఏ వర్గానికి మరింత ప్రాతినిధ్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది అన్నది పరిశీలించే అవకాశం ఉంది. దీనికి తోడు పార్టీ కోసం చేసిన సేవలు, నియోజకవర్గంలో గెలుపు సామర్థ్యం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే సామర్థ్యం, పార్టీ అధిష్ఠానంతో సమన్వయం వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. ఈ రేసులో ముందుగా వినిపిస్తున్న పేరు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ఆయన బీసీ కోటాలో బలమైన పోటీదారుగా ఉన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. కరీంనగర్ ప్రాంతానికి కేబినెట్‌లో మరింత ప్రాతినిధ్యం కల్పించాలన్న లెక్కతో పాటు బీసీ సామాజిక సమీకరణాన్ని బలోపేతం చేయాలన్న దిశలో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.కొండా సురేఖ స్థానాన్ని ఎలా భర్తీ చేయాలన్నది ప్రత్యేక చర్చ ఎస్టీ కోటాలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం కేబినెట్‌లో సీతక్క ఎస్టీ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే లంబాడా సామాజిక వర్గానికి కూడా కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఉంది. బాలు నాయక్, రాంచందర్ నాయక్ పేర్లు పరిశీలనలోకి వస్తున్నాయి. మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై చాలాకాలంగా ఆశలు పెట్టుకోగా, ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరికి కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలా అన్నది అధిష్ఠానం ముందున్న కీలక ప్రశ్న. గడ్డం ప్రసాద్ కుమార్ పేరు గతంలో కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ చర్చల్లో వినిపించింది. అయితే ఆయన ప్రస్తుతం శాసనసభ స్పీకర్‌గా ఉన్నారు. స్పీకర్‌ను మంత్రి పదవిలోకి తీసుకోవాలంటే ముందుగా స్పీకర్ పదవికి మరో నేతను ఎంపిక చేయాల్సి ఉంటుంది.టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేరు కూడా గతంలో మంత్రి పదవి కోసం వినిపించింది. ఆయనను కేబినెట్‌లోకి తీసుకుంటే పార్టీ అధ్యక్ష పదవిలో మార్పు చేయాల్సి ఉంటుంది. అందుకే మహేశ్ కుమార్ గౌడ్ విషయంలో నిర్ణయం తీసుకోవాలంటే ప్రభుత్వం, పార్టీ రెండింటినీ సమన్వయం చేసే రాజకీయ నిర్ణయం అవసరం. ఆయన పేరు ఉన్నప్పటికీ ఇది హైకమాండ్ స్థాయిలో తేలాల్సిన అంశం. సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు వంటి పేర్ల విషయంలో పరిస్థితి కొంత భిన్నంగా కనిపిస్తోంది. అయితే సుదర్శన్ రెడ్డికి ప్రభుత్వ సలహాదారు బాధ్యతలు, ప్రేమ్‌సాగర్‌రావుకు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ బాధ్యతలు లభించాయి. అన్నింటి కంటే ముఖ్యంగా కొండా సురేఖ తొలగింపు తర్వాత ఏర్పడిన ఖాళీని ఎలా భర్తీ చేయాలన్నది ప్రత్యేక చర్చగా మారింది.మహిళా ప్రాతినిధ్యాన్ని పార్టీ పరిగణనలోకి తీసుకునే అవకాశం : ఒక మహిళా మంత్రి స్థానంలో కొత్తగా వచ్చే వ్యక్తి ఎంపికలో కూడా సామాజిక సమీకరణాలతో పాటు మహిళా ప్రాతినిధ్యాన్ని పార్టీ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో సురేఖ తొలగింపుతో ఏర్పడిన రాజకీయ అసంతృప్తిని మరింత పెంచకుండా పార్టీకి బలాన్నిచ్చే నేతలను ఎంపిక చేయాలన్నది పార్టీ హైకమాండ్ ఆలోచన. ఏదేమైనప్పటికీ కేబినెట్ విస్తరణలో భాగంగా మంత్రి పదవుల భర్తీ ప్రక్రియ ఎప్పటికి పూర్తి అవుతుందో చెప్పలేని పరిస్థితి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతల్లో నెలకొంది.



# బాలిక ఆచూకీ ఏదీ ప్రధాని, సీఎం కష్టపడుతుంటే మీరేం చేస్తున్నారు ఏపీ పోలీసులపై హైకోర్టు ఫైర్

**గుంటూరులో అదృశ్యమైన 15 ఏళ్ల బాలిక కేసులో హైకోర్టు సీరియస్**

**వయసును లెక్కచేయకుండా ప్రధాని, సీఎం పనిచేస్తుంటే పోలీసుల నిర్లక్ష్యమేంటని ప్రశ్న**

**డీజీపీ తీరుపై న్యాయమూర్తుల ధర్మాసనం అసంతృప్తి**



రాష్ట్రంలో పోలీసుల దర్యాప్తు తీరుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మండిపడింది. 75 ఏళ్ల వయసులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, 76 ఏళ్ల వయసులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశం, రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. కానీ, పోలీసులు మాత్రం అదృశ్యమైన ఓ పదిహేనేళ్ల బాలిక ఆచూకీ కనుగొనలేకపోతున్నారని రాష్ట్ర డీజీపీని ఉద్దేశించి హైకోర్టు వ్యాఖ్యలు చేసింది. గుంటూరుకు చెందిన బాలిక మిస్సింగ్ కేసులో పోలీసుల వైఫల్యాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. సిట్ పేరుతో కాలయాపన చేయొద్దని స్పష్టం చేసింది.అసలేం జరిగిందంటే గుంటూరు నగరంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఓ బాలిక (15) పదో తరగతి చదువుతోంది. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేక్ జాన్ సైదా అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో బాలికను అతడు ట్రాప్ చేశాడు. ఈ క్రమంలో ట్యూషన్‌కు వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆ యువకుడే తన కుమార్తెను తీసుకువెళ్లాడని బాలిక తండ్రి పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు నెలలు గడుస్తోం ది. అయినా ఇప్పటికీ బాలిక ఆచూకీ కనిపెట్టలేదు. దీంతో బాధితుడు న్యాయం కోసం హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు.సిట్ ఏర్పాటు ఓ కంటితుడుపు చర్య ఈ వ్యాజ్యంపై జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ తుహిన్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విచారణ ప్రారంభం కాగానే, బాలిక ఆచూకీ ఇంకా దొరకలేదని స్టేట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఎస్జీపీ) తిరుమాను విష్ణుతేజ కోర్టుకు తెలిపారు. ఈ వ్యవహారంపై డీజీపీ సిట్ ఏర్పాటు చేశారని చెప్పారు. మిస్సింగ్ కేసును కిడ్నాప్ కేసుగా మార్చామని వివరించారు. సిట్ సభ్యుల వివరాలను కోర్టుకు అందజేశారు. ఈ వివరాలను పరిశీలించిన ధర్మాసనం పోలీసుల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. కేవలం సిట్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటారా అని డీజీపీని ప్రశ్నించింది. ఇది కేవలం కంటితుడుపు చర్యేనని వ్యాఖ్యానించింది.విఫలమైన వారికే సిట్‌లో చోటా సిట్ కూర్పుపైనా న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. మూడు నెలలుగా బాలికను కనుగొనడంలో పట్టాభిపురం పోలీసులు విఫలమయ్యారు. ఆ విఫలమైన ఠాణా పోలీసులకే మళ్లీ సిట్‌లో ఎలా స్థానం కల్పిస్తారని న్యాయమూర్తులు ప్రశ్నించారు. ఈ కేసును డీజీపీ చాలా తేలిగ్గా తీసుకున్నట్లు కనిపిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. కేసు దర్యాప్తు ఎలా చేయాలో కోర్టు చెప్పే పరిస్థితి తెచ్చుకోవద్దని పోలీసులకు హితవు పలికారు. డీజీపీ నుంచి ఇలాంటి నిర్లక్ష్య వైఖరిని తాము ఆశించడం లేదన్నారు. ఇలాంటి అధికారుల వల్లే ప్రభుత్వాలకు చెడ్డపేరు వస్తుందని ధర్మాసనం వ్యాఖ్యానిం చింది.డీజీపీని పిలిపిస్తామన్న కోర్టు బాలిక ఆచూకీ లభించకపోతే డీజీపీ హరీశ్ కుమార్ గుప్త కోర్టును కొంత సమయం అడిగి ఉండాల్సిందని ధర్మాసనం అభిప్రాయపడింది. అది వదిలేసి గుంటూరు జిల్లా ఎస్పీని నివేదికలు అడగడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. డీజీపీ స్వయంగా రంగంలోకి దిగి సిబ్బందిని పరుగులెత్తిస్తే, బాలిక ఆచూకీ వెంటనే దొరుకుతుందని వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంలో డీజీపీని కోర్టుకు పిలిపించేందుకు సైతం న్యాయస్థానం సిద్ధమైంది. ఈ దశలో స్పందించిన ఎస్జీపీ విష్ణుతేజ, బాలిక ఆచూకీ కనుగొనేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నామని కోర్టుకు విన్నవించారు. సోమవారం నాటికి బాలికను కోర్టు ముందు హాజరుపరుస్తామని హామీ ఇచ్చారు. దీంతో ధర్మాసనం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

# ఏపీలో రెండేళ్ల తర్వాత విధుల్లోకి ఇద్దరు ఐపీఎస్‌లు.. కొనసాగనున్న క్రమశిక్షణ చర్యలు

**కాదంబరి జెత్వానీ కేసులో ఐపీఎస్ అధికారులు కాంతి రాణా, విశాల్ గున్ని సస్పెన్షన్ రద్దు**

**వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులు జారీ**

**వారిపై క్రమశిక్షణ, క్రిమినల్ విచారణలు యథావిధిగా కొనసాగుతాయన్న ప్రభుత్వం**

**అధికార దుర్వినియోగం ఆరోపణలపై 2024 సెప్టెంబర్‌లో సస్పెన్షన్**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాదంబరి జేత్వానీ కేసులో సస్పెన్షన్‌కు గురైన ఇద్దరు ఐపీఎస్ అధికారులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఊరట కల్పించింది. ఐపీఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నిలపై ఉన్న సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. అయితే, వారిపై పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణ, క్రిమినల్ విచారణలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.దాదాపు రెండేళ్ల క్రితం, 2024 సెప్టెంబర్ 15న ఈ ఇద్దరు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. వీరితో పాటు అప్పటి డీజీపీ (ఇంటెలిజెన్స్) పి. సీతారామాంజనేయులు, వెస్ట్ జోన్ ఏసీపీ కె. హనుమంతరావు, ఇబ్రహీంపట్నం సీఐ ఎం. సత్యనారాయణలపై కూడా వేటు పడింది. భూవివాదం, బెదిరింపుల కేసుకు సంబంధించిన దర్యాప్తులో అధికార దుర్వినియోగం, విధివిధానాలు పాటించలేదనే ఆరోపణలపై వీరిని సస్పెండ్ చేశారు.

**కేసు నేపథ్యం**



2024 ఫిబ్రవరి 2న వైఎస్సార్‌సీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముంబైకి చెందిన నటి, మోడల్ కాదంబరి జెత్వానీ, ఆమె కుటుంబ సభ్యులపై ఇబ్రహీంపట్నం పోలీసులు ఫోర్జరీ, చీటింగ్, బెదిరింపుల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరుసటి రోజే విజయవాడ పోలీసు బృందం ముంబై వెళ్లి జెత్వానీని, ఆమె తల్లిదండ్రులను అరెస్టు చేసి విజయవాడకు తీసుకొచ్చింది. అయితే, ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే తమను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్లాన్ చేశారని, తమను అక్రమంగా నిర్బంధించి వేధించారని జెత్వానీ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ఆరోపణలపై జరిగిన విచారణలో, ఎఫ్ఐఆర్ నమోదుకు ముందే విమాన టికెట్లు బుక్ చేశారని, ఉన్నతాధికారుల ఆదేశాలతోనే అరెస్టు జరిగిందని తేలడంతో ఈ అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది.మరోవైపు, ఈ కేసులో జెత్వానీపై కూడా విచారణ కొనసాగుతోంది. ఆమెపై దాఖలైన ఛార్జ్‌షీట్‌లో విద్యాసాగర్ నుంచి సుమారు రూ. 1.32 కోట్లు వసూలు చేశారని సీఐడీ ఆరోపించింది. ఈ ఆరోపణలను జెత్వానీ ఖండించారు. తనపై తప్పుడు కేసు బనాయించారని, తానే బాధితురాలినని ఆమె వాదిస్తున్నారు.

## కొండా సురేఖ ఉద్వాసనతో మళ్లీ తెరపైకి 'సెంటిమెంట్

**మంత్రివర్గం నుంచి కొండా సురేఖ ఉద్వాసన**

**దేవాదాయ శాఖ మంత్రులకు పదవీ గండం అనే చర్చ**

**దశాబ్దాలుగా కొనసాగుతున్న రాజకీయ దుస్థితి**

**ఉమ్మడి ఏపీ నుంచి తెలంగాణ వరకు పలువురు మంత్రుల ఉదంతాలు**

**తాజాగా ఈ జాబితాలో చేరిన కొండా సురేఖ**



తెలంగాణ మంత్ర ్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించడంతో, దేవాదాయ శాఖ మంత్రి పదవికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన చర్చ మళ్లీ రాజకీయ వర్గాల్లో మొ దలైంది. 'దేవుడి శాఖ'గా పేరున్న ఈ శాఖను చేపట్టిన మంత్రులకు రాజకీయంగా కలిసి రావడం లేదనే ఓ బలమైన 'సెంటిమెంట్' దశాబ్దాలుగా కొనసాగుతోంది. తాజాగా సురేఖ ఉద్వాసనతో ఈ వాదనకు మరింత బలం చేకూరినట్లయింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి తెలంగాణ వరకు దేవాదాయ శాఖను నిర్వహించిన మంత్రుల రాజకీయ భవిష్యత్తు ఇబ్బందుల్లో పడటం చరిత్ర చూస్తే అర్థమవుతుంది. 1962లో ఉమ్మడి ఏపీ తొలి మహిళా దేవాదాయ మంత్రి సదాలక్ష్మి ఏడాదిలోనే పదవి కోల్పోయి, ఆ తర్వాత ఎన్నికల్లో ఓడిపోయారు. 1983లో ఎన్టీఆర్ కేబినెట్‌లో ఈ శాఖను చూసిన ఈలి ఆంజనేయులు కొన్ని నెలల్లోనే అనారోగ్యంతో మరణించారు. చంద్రబాబు హయాంలో దామచర్ల ఆంజనేయులు, దండు శివరామరాజు; వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎం. సత్యనారాయణ రావు (ఎమ్మెస్సార్), జూపల్లి కృష్ణారావు వంటి వారు ఈ శాఖను నిర్వహించిన తర్వాత రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దేవరయాంజాల్ భూముల వివాదంలో ఎమ్మెస్సార్ పదవి కోల్పోగా, దండు శివరామరాజు ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.రాష్ట్ర విభజన తర్వాత కూడా ఈ సెంటిమెంట్ కొనసాగింది. ఏపీలో బీజేపీ నేత మాణిక్యాలరావు 2019 ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం దేవాదాయ మంత్రిగా పనిచేసిన అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు.ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో దేవాదాయ శాఖ బాధ్యతలు చేపట్టిన కొండా సురేఖను, బాధ్యతలు తీసుకున్న 9 నెలల్లోనే మంత్రివర్గం నుంచి తొలగించారు. దీంతో ఆమె కూడా ఈ 'సెంటిమెంట్' జాబితాలో చేరారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో కేసీఆర్ హయాంలో బర్తరఫ్ అయిన మంత్రి రాజయ్య, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవి కోల్పోయిన కొండా సురేఖ ఇద్దరూ వరంగల్ జిల్లాకు చెందిన నేతలే కావడం మరో యాదృచ్ఛికం.

## వంటింటిపై ధరల పిడుగు.. ఆకాశాన్నంటిన ఉల్లి, అల్లం, వెల్లుల్లి

**సామాన్యుడి వంటింట్లో ధరల మంట**

**నెల రోజుల్లోనే రెట్టింపు స్థాయికి చేరిన ఉల్లి ధర**

**వినియోగదారుడి జేబుకు చిల్లు**

**రైతుకు గిట్టుబాటుతో ఆనందం**

**వర్షాభావంతో భారీగా పడిపోయిన దిగుబడులు**

**కొత్త పంట వచ్చేవరకు ధరలు తగ్గవంటున్న అధికారులు**




సామాన్యుడి వంటింట్లో ధరల మంట రాజుకుంది. నిత్యావసరాలైన ఉల్లి, అల్లం, వెల్లుల్లి ధరలు ఆకాశాన్నంటుతూ నెలవారీ బడ్జెట్‌ను తలకిందులు చేస్తు న్నాయి. ముఖ్యంగా ఉల్లి ధర నెల రోజుల వ్యవధిలోనే రెట్టింపు కావడంతో వినియో గదారులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. అయితే, ఈ ధరల పెరుగుదల రైతులకు మాత్రం ఊరటనిస్తోంది.హైదరాబాద్ మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో నెల క్రితం క్వింటాల్ రూ. 2,000 ఉన్న మహారాష్ట్ర ఉల్లి ధర, ఇప్పుడు ఏకంగా రూ. 5,000 మార్కును తాకింది. ఏడాది కాలంలో ఇదే గరిష్ఠ ధర అని వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లి బాటలోనే అల్లం, వెల్లుల్లి కూడా పయనిస్తున్నాయి. కర్ణాటక నుంచి వచ్చిన అల్లం క్వింటాల్ రూ. 16,000 పలుకుతుండగా, మధ్యప్రదేశ్ నుంచి దిగుమతి అయిన వెల్లుల్లి ధర క్వింటాల్‌కు రూ. 19,000గా నమోదైంది. దీంతో బహిరంగ మార్కెట్‌లో కిలో వెల్లుల్లి ధర రూ. 250 దాటిపోయింది.ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం వర్షాభావ పరిస్థితులతో దిగుబడులు తగ్గడమేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మహారాష్ట్రలో గత జూన్, జులై నెలల్లో కురిసిన భారీ వర్షాలకు పంట దెబ్బతింది. మరోవైపు, కర్ణాటక, కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక ఉల్లి సాగు గణనీయంగా పడిపోయింది. ఫలితంగా, రోజుకు 20 వేల క్వింటాళ్లు రావాల్సిన మలక్‌పేట మార్కెట్‌కు ప్రస్తుతం కేవలం 5 వేల క్వింటాళ్ల ఉల్లి మాత్రమే వస్తోంది.ధరల పెరుగుదల వినియోగదారులకు భారంగా మారినప్పటికీ, రైతులకు మాత్రం ఆనందాన్నిస్తోంది. గతంలో గిట్టుబాటు ధర లేక పంటను రోడ్లపై పారబోసిన రైతులు, ఇప్పుడు మంచి ధర దక్కుతుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో కొత్త పంట మార్కెట్‌కు వచ్చే వరకు ధరలు తగ్గకపోవచ్చని, ఈ భారం తప్పదని వ్యాపారులు చెబుతున్నారు.

# రామ మందిర ట్రస్టుకు కొత్త సీఈవో... స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ

**రామ మందిర నిధుల చోరీపై సిట్ నివేదికను బయటపెట్టాలని డిమాండ్**

**ప్రజల భక్తిని అపహాస్యం చేసి కోట్లు దోచుకున్నారని విమర్శ**

**తెలంగాణ ఓటర్ల జాబితా సవరణలపై ప్రజలకు కీలక సూచనలు**

**ఓటర్లను చనిపోయినట్లు తప్పుగా చూపిస్తున్నారని ఆరోపణ**



అయోధ్య రామ మందిర నిర్మాణానికి అందిన విరాళాల్లో జరిగిన అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఇచ్చిన నివేదికను ఎందుకు బహిర్గతం చేయడం లేదని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రజల విశ్వాసాన్ని అపహాస్యం చేయడంతో వారు ఆగ్రహంగా ఉన్నారని ఆయన అన్నారు.గురువారం హైదరాబాద్‌లో ఒవైసీ మీడియాతో మాట్లాడారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టుకు తొలి సీఈవోగా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నియమించడంపై ఒవైసీ స్పందించారు. "గతంలో చేసిన నియామకాలు ఎవరు చేశారు ప్రభుత్వమే కదా పార్లమెంటులో బిల్లు పెట్టి ట్రస్టును ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కూడా కోట్లాది రూపాయల దొంగతనం జరిగింది. ఇప్పుడు ఎవరిని నియమించుకున్నా అది ప్రభుత్వ ఇష్టమే. కానీ, ఆ దొంగతనం ఎవరు చేశారో ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు" అని అన్నారు.ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదై, నివేదిక కూడా సిద్ధంగా ఉన్నప్పుడు దానిని ఎందుకు బయటపెట్టడం లేదని ఆయన నిలదీశారు. నమ్మకం పేరుతో ఓట్లు, అధికారం సంపాదించి కొందరు అందినకాడికి దోచుకున్నారని ఆరోపించారు.

**ఓటర్ల జాబితాపై సూచనలు**

తెలంగాణలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలోనూ అవకతవకలు జరుగుతున్నాయని ఒవైసీ అన్నారు. మ్యాపింగ్‌లో తేడాలు, ఒకే కుటుంబంలో ఆరుగురికి పైగా ఓటర్లు ఉన్న సందర్భాల్లో నోటీసులు జారీ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి నోటీసులు అందుకున్న వారు వెంటనే విచారణకు హాజరై ఆధార్ కార్డు, ఇతర పత్రాలను సమర్పించాలని సూచించారు. కొందరు ఓటర్లు బతికి ఉన్నా, తమ చిరునామాలోనే నివసిస్తున్నా, చనిపోయినట్లుగా లేదా వేరే ప్రాంతానికి మారినట్లుగా తప్పుగా నమోదు చేస్తున్నారని ఫిర్యాదులను ప్రస్తావించారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI S HARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI . TELTEL/2021/81092 : PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com